
# మాతృత్వం

బమ్మిడి జగదీశ్వరరావు



నేను మిత్రుడు రామారావు కోరిక మీద వాళ్ళూరు బయలుదేరాను. రైలు దిగి మరో బస్సు ఎక్కి ... మళ్ళీ బస్సు దిగి కాలిబాటన నడుస్తుంటే నాకయితే చాలా విసుగ్గానే వుంది. రామారావుకి మాత్రం ఊరు దగ్గరవుతున్న కొద్దీ ఉషారెక్కువ అవుతున్నట్లుంది. ఎంత సొంత ఊరు వెళుతుంటే మాత్రం ఆనందం కలగొచ్చు గాక, కాని ప్రయాణ బడలిక ఎటు పోయింది?

తెల్లారగట్ల అనగా ఎక్కితే ఇప్పుడు రాత్రి పదకొండు గంటలు కావొచ్చు అనుకుంటూ గడియారం వెన్నెల వెలుగులో చూశాను. టైము పదకొండు ఎప్పుడో దాటింది. పొలాల మధ్య గట్లు పాముల్లా అగుపడుతున్నాయి. సన్నగా వీచే గాలికి చేను తలలాడిస్తున్నట్లుగా తోస్తోంది. మొత్తానికి వాతావరణం మాత్రం ఆహ్లాదంగానే వుంది. రామారావయితే కూని రాగమేం కర్మ-మంచి పాటే అందుకున్నాడు.

రామారావూ నేనూ ఒకే కంపెనీలో ఒకే దగ్గర పనిచేస్తున్నాము. అంతర్గతమయిన కొన్ని విషయాలేమో కాని చాలా విషయాల్లో మా ఇద్దరికీ ఏకీభావం వుంది. చివరి రోజుల చదువులు, ట్రయినింగ్ ఇద్దరం కలిసే చేశాం. ఇప్పుడు పెళ్ళిళ్ళు అయిపోయి వేరే వేరేగా వుంటున్నాం గాని అంతకు ముందయితే ఇద్దరం కలిసి ఒకే ఇల్లు తీసుకున్నాం. వంటా తంటల్లో కూడా భాగస్వాము లమయ్యాము. అలా మా స్నేహం బాగా పెనవేసుకుంది. అసలు రామారావు చాలా రోజుల నుంచి వాళ్ల సొంత వూరు రమ్మని తినేస్తున్నాడు. ఇన్నాళ్ళకి అయింది వీలు. అదీ పెళ్ళాం పిల్లల్ని వెంటేసుకుంటే తెమల్లేమని వెంటనే వచ్చేద్దా మని మేం ఇద్దరమూ బయలుదేరాం.

"అదిగో అదే ఊరు ... వచ్చేశాం" అన్నాడు రామారావు. కాని రామారావు ఇందాకటి కంటే వేగంగా అడుగులు వేస్తు న్నాడు. వూరు దగ్గరయిందనేమో! నేను పరుగులాంటి నడకతో వెనకాలే రామారావు చూపించిన వేపు చూశాను. అక్కడ ఊరు న్నట్లుగా లేదు. అడవున్నట్లుగా దట్టంగా చెట్లు బాగా పెరిగేసి వున్నాయి. అందులో నుండి ఎలక్ట్రిక్ లైట్ల కాంతి గమ్మత్తుగా కనిపిస్తోంది.

కాస్సేపట్లోనే వూరు చేరుకున్నాం. పోలీసులు కాపలా లేని ఆ ఊర్లో కుక్కలు మాత్రం వున్నాయి. అవి మొరగటం ప్రారంభించేయి. ఇంతలో అటుకేసి ఓ కుర్రాళ్ళ గుంపు పోతూ కనిపించింది. అంతే ఇక అవి వారి వెంట బడ్డాయి.

"ఇవే రక్షక భటులు ... నైటు వాచ్మార్సు ... గూర్ఖాల్లా కునుకు పాట్లు తీయవు. చప్పు డయితే చాలు అరిచేస్తాయి. పరిగెత్తామా కరిచే స్తా యి. మనిషిని వాసన కూడా చూస్తాయి!' ఆ కుర్రోళ్ళు రెండో ఆట సినిమాకి పొరు గూరు వెళ్ళి వచ్చినట్లున్నారు..." అన్నాడు రామారావు.

"ఎంతోపికో" పైకే అన్నాను. నాలో ఓపిక నశించిందనేమో· రామారావు నవ్వాడు.

వీధి దాటుతుంటే ప్రారంభంలో గుడి కనిపించింది. తరువాత వీధంతా పూరిపాకలే. అక్కడక్కడా లెక్కపెట్టడానికి వీలుగా వున్నట్లు కొన్ని పెంకుటిల్లు; ఓ నాలుగు డాబాలు కనిపించాయి. వీధులు పెద్ద విశా లంగా లేవు.

దానికి తోడు ఇళ్ళ ముందర ఆవా సోళ్ళూ ఈవాసోళ్ళూ మంచాలేసుకు పడు కున్నారు. వారంతా యుద్ధంలో నేలకొరిగిన సైనికుల్లా చలనం లేనట్లు పడి వున్నారు. ఇంకా అరుగుల మీద ఎక్కడ పడితే అక్కడ పడుకొని వున్నారు. వేసవి కాలమనేమో వీధులు నిండిపోయున్నాయి. పిల్లా పాపా అంతా పగలంతా పనిచేసి అలసిపోయినట్లు వంటి మీద బట్టలు స్థానభ్రంశం చెందినా గుర్తున్నట్టు లేదు. పెనిమిటి భార్యలు గాబోలు ఒకరిద్దరు పట్టుకొనే పడుకున్నారు.

"మంచులోనా..." ఆశ్చర్యంతో అడగబోయాను.

"అలవాటు. అలవాటయితే మంచేటి మంటేటి ఏదీ ఏమీ చేయలేదు" అని రామారావు ఓ ఇంటిముందు ఆగాడు.. తలుపు కొట్టాడు. అదే వారిల్లనుకుంటాను. ముందిల్లు పెంకుటిల్లయినా వెనుకది మాత్రం పూరి పాకే.

"ఎవరయ్యా" అంటూ తలుపులు తెరుచుకున్నాయి. ఇంతలో అరుగుమీదున్న ఓ ముద్ద ముసలాయన "నాయనా రామా..." పిలాడు. చూపు కంటే గొంతు పోల్చినట్టున్నాడు. "రాముడూ" ఆత్రంగా పందు ముసర్ది రామారావును తడిమేసింది. చాలా సేపు వదలలేదు. వాళ్ళిద్దరూ రామారావు తలిదండ్రులని నాకర్థమయింది.

తరువాత "అయ్యా! బాగున్నావా" అని నన్ను అడిగారు. తెలియకపోయినా, "ఆ ... బాగున్నానమ్మా" అన్నాను.

"కోడలూ మనమలూ ఏరి" ఆశగా మా వెనక్కి చూశారు, వాళ్ళు వెనకాతల వస్తున్నారేమోనని.

"ఆళ్ళు రాలేదు" అన్నాడు రామారావు.

"పిల్లలకి పరీక్షలవుతున్నాయి" సర్ది చెప్పాడు.

"...అంతేనా లేపోతే ఎళ్ళిరావటం దూరమనా..." చాలా బాధపడుతున్నట్టుగా అడి గింది రామారావు తల్లి.

"లేదమ్మా... అలా ఏం కాదు. పైగా సెలవు నాకు లేదు."

"అలాటోడవు ఏనికి రావాల ... మాకేడిపించడానికి గాని ... నీవు రాకపోతే ఏ బాధో పడతాం... వచ్చి ఎంటనే ఎలిపోయి మరింత మాకు ఏడిపిస్తావు. ఏముద్యోగాలు ... నలు గుర్నికన్నాననే గాని నలుగురూ నాలుగు దిక్కులకి సర్దుకున్నారు. ఆ బగమంతుడు దిబ్బయిపోయిన బగమంతుడు దగ్గరకయినా తీసుకురాడు" అంది దుఃఖంతో గొంతు కూడుకుపోతుంటే ఆ తల్లి.

"అన్నీ ఎలా జరుగుతాయి... వచ్చీ మంటే మీరిద్దరు రారు" రామారావు విసు కున్నట్టుగా అన్నాడు.

"ఆ ... ఊరొదిలెయ్యాల్రటా... కన్న కొడుకుల కోసం కన్నూరు వదిలెయ్యాలని వుంది. సెక్కాముక్కా ఎవరికో అమర్సెయ్యాల... మీముండబట్టి గాని లేపోతే ఏనాడో కట్టిన ఈ ఇల్లు పెచ్చు పెచ్చులు రాలిపోతున్నా బాగుసేసినం. వదిలేత్తే అంతా వల్లకాడవు తాది" రామారావు తండ్రి అన్నాడు.

రెండు క్షణాల నిశ్శబ్దం.

"ముండ మతి నిలబడే మాట్లాడించి నాను. లోనికి రండి. పాపం పొద్దుటనగా ఎక్కుతారు. ఎప్పుడు తిన్నారో ఏమో... సల్లటన్నముంది గాని ఏనికి జలుబు సేద్ది. వేడిది ఒక ముద్ద మీరు సాన్నాలు సేసేలోగా వండేత్తాను" అంది లోపలికి నడుస్తూ ముసలి తల్లి.

"పరవాలేదు... ఇప్పుడేమీ వద్దు. భోజనం హోటల్‌లో చేశాం" అని నేనన్నాను.

"సేస్తే ఎక్కడింక కడుపులుండి పోనాది గానీ, వోలె నచ్చిమీ అటుకులుప్మా సేసియ్యే ... కంతేసి తినేసి పడుకుంతే తెల్లారి కాపోతే తిందురు..." అన్నాడు తండ్రి జగన్నాథం.

"అలాగే సేత్తాను ... ముందుడుకు నీళ్ళెట్టేత్తాను. నాలుగు సెంబులు తల మీద నుండి గుమ్మరించుకుంటే పత్తింగుం తాది. పట్టిన నిద్దరయినా సక్కగా పడతాది" అంటూ వన్నాట్లో రెండు జోళ్ళ పొయ్యి మీద రెండు మట్టి కుండలెట్టి నీళ్ళు పోస్తుంటే రామారావు సాయం చేయబోయాడు.

"నువ్వెందుకు ఒక సిటం కూర్సోరా" అంది నచ్చిమి.

## నివేదన

నాలోని ఆవేశానికి ఆర్ద్రతకు
నాలోని సంతోషానికి, దుఃఖానికి
కేంద్ర బిందువు నీవే నేస్తం!

ఎన్ని రాత్రులు నీ జ్ఞాపకాల మధుర స్మృతులతో మైమరచానో
మరెన్ని రాత్రులు నీ ఎడబాటును భరించలేక మౌనంగా రోదించానో

నిన్న...నేడు...రేపు
నేటి నుండి రేపుకు సాగిపోయే ఈ పయనంలో
నిన్ను తలచని రోజు లేదు!

నా చూపును నీ కళ్ళల్లో
నా మాటను నీ గొంతులో
నా ఆనందాన్ని నీ చిరునవ్వులో
నా భవిష్యత్తును నీ మౌనంలో
వెదికేవాడ్ని నేనొక ప్రేమికుడ్ని నిరంతర శ్రామికుడ్ని

అక్కడ నీవు...
కాలాన్ని కాళ్ళీడ్చుకు గడుపుతుంటే
ఇక్కడ నేను...

ఈ సైనిక శిబిరాలలో ప్రమాదం పొంచివున్న శత్రువ్యూహాలలో
రాత్రనక పగలనక మర ఫిరంగుల హోరుతో, వైరులతో పోరుతో
లక్ష్యాన్ని ఛేదించే ఏకాగ్రతలో నిన్ను అలక్ష్యం చేశానని కోపమా నేస్తం!

బ్రతుకంటే తీపిలేని రేపంటే ఆశలేని
ఈ మంచు ఎడారిలో నిర్జన నిశీధిలో
నన్ను ఉత్తేజ పరచేది కర్తవ్యోన్ముఖుడ్ని చేసేది
నిష్కల్మషమైన నీ చిరునవ్వే

ఈ మంచులానే నా మనస్సు మొద్దుబారింది
చంపటం చావటంతోనే నా మనస్సు కరుడుకట్టింది

కాని...నాలో పెంచుకున్న ప్రేమ
రెప్పచాటున దాగిన కన్నీటి చుక్కలా
చిరుగాలి తాకగానే వర్షించే మబ్బులా
నిశ్శబ్దంగా నిర్మలంగా వుంది నేస్తం

ఎందుకో తెలియదు నా నయనాలు అశ్రుపూరితాలయ్యాయి
నేనిక చూడలేను...ఇంకేమీ వ్రాయలేను
మరి వుంటాను, శలవా నేస్తం!

— పి. శ్రీనివాస్

''ఇప్పుడెందుకమ్మా శ్రమ... ఒరే రామారావు...'' నే చెప్పబోయాను.

''మా అమ్మ మాటకు ఎదురు లేదు. అన్నాదంటే జరగాల్సిందే...'' చిన్నగా నవ్వుతూ అన్నాడు రామారావు. ఆ తల్లి 'నా మాటకు ఎదురులేదనేమో' మురిసిపోతుంది. అంతకుమించి కొడుకు వచ్చాడని ఆనందంగా వున్నట్లు ఆ ముడ్డయిపోయిన బుగ్గలు సయితం చెపుతున్నాయి.

తాటాకులు, ఎండుగడ్డితో పొయ్యి బ్రహ్మాండమైన మంటతో కాలుతోంది. కాని 'పొట్టు' నిండిపోతోంది. అయితే ఆ కుట్టు (కాలిన వంట చెరకు బూడిద)ని కుట్టు పుల్లతో పొయ్యికి వుండే మరో ద్వారం ద్వారా తీసేస్తోంది. నేనంతా పరిశీలిస్తున్నాను. కొద్ది నిముషాల్లోనే మా కళ్ల ముందు రెండు కుండల్లో నీళ్ళు సలసలా కాగిపోయాయి.

తరువాత పొయ్యిమీద కుండని గుడ్డ పట్టి దించి తల్లి తీసుకెళ్తుంటే ''నువ్వుండు నే తీసికెళ్తా'' లాగేసుకొని రామారావు పెరట్లోకి వెళుతుంటే ''జాకర్తరా... సెయ్యి కాలు తాది'' కేకలేసిందామె. పెరట్లో సిగిడీ మీద గోలెంలో రెండు కుండల నీళ్ళు పోశాడు రామారావు. నేను వెనకాలే తువ్వాలు పట్టుకొని నిలిచాను.

''నీలు వెచ్చన సరిపోయినాయా...లేపోతే రెండు సెంబులు సల్లన్నీలు తొరపమంటావా?'' అడిగిందామె.

''ఆ... సరిపోయాయి. నీవెళ్ళి నీ పని చూడు'' రామారావు చెప్పాడు. ఆ తల్లి ఇంట్లోపలకి వెళ్ళిపోయింది.

ఆ వెంటనే రామారావు తండ్రి జగన్నాథం వచ్చాడు. సబ్బు డొక్కు అందిస్తూ ''సబ్బు సిన్న ముక్కే వున్నాది. కోమిటోడి నిప్పుడేటి లేపుతాము. తెల్లారి వాసన సబ్బు తెస్తాను. అయినా మీ యమ్మకి ఇలాటివేవన్నా వత్తాయనే రెండు ముక్క లుంచమని సెప్పినా అది మరిసిపోయి నట్టుంది'' అన్నాడు.

''పరవాలేదు లెండి. మీరు పడుకోండి ... వెళ్ళండి'' అన్నాను నేను. ఆ తలిదండ్రు లిద్దరూ ప్రతీది అమర్చి పెట్టడమూ అంతగా ఇదయిపోవడం నాక్కాస్తంత నవ్వొచ్చి 'మమకారం' అనుకున్నాను.

జగన్నాథరావు లోపలికి వెళ్ళాడో లేదో ఆయన భార్య మళ్ళీ వచ్చింది. ''రేపు తానా లకి ముందర నలుగెట్టుకుందురు. కుళ్ళా గ్రటా వగ్గేత్తాది. సేదు కూడా కంతేసి నూరుతాను తాగేయండి. పొట్ట పురుగులే మున్నా సచ్చిపోతాయి. వంటికి వుండు పుట్టదు. దురదలు రావు ...'' ఆమింకా చెపుతూనే వుంది.

''తాలింపు మాడిపోతంది రాయే...'' జగన్నాథం కేక వినిపించేసరికి ''కలపొమ్మ గదా కాస్తంత మాటాడనివ్వవు'' అంటూ ఇంట్లోకి వెళ్ళిపోయింది.

''తల్లిదండ్రులకి పిల్లలు ఎంత పెద్ద వాళ్ళయినా చిన్నవాళ్ళలాగే కనపడతారు. వాళ్ళ చేతుల మీదే పెరగడం కదా...'' రామారావు తల మీద నుంచి నీళ్ళోంపు కున్నాడు.

ఆ మాటలు ఇంట్లో సన్నివేశాలు చూస్తుంటే అది అర్థరాత్రి లాగ లేనే లేదు. తల్లీ బిడ్డల మమకారాలు, అనురాగం, ఆప్యాయత, ప్రేమ, పెనవేసుకున్న బంధాలు, పేగులు వేసిన ముడి అన్నీ కలిసి తీయగా కనిపిస్తోంది. నాకు ముసలి తల్లి గుర్తుకొచ్చి వళ్ళు జలదరించింది. తండ్రి పోయినా తను ఒంటరి కాలేదు. తనే అన్నీ...



**బాబ్బాబు**

**ఆకాశరామన్న: హలో! ఎవరు? ముబ్బారావా? నీ భార్య ఇప్పుడు నా కస్టడీలో భద్రంగా వుంది.**
**ముబ్బారావు: బాబ్బాబూ! నువ్వడిగిన ఐదు లక్షలు పంపిస్తున్నాను. ఇక్కడికి పంపించకు...**

— ఉపద్రష్టసాయి

''ఏంటిరా ఆలోచిస్తున్నావు. నా స్నానం అయిపోయింది. త్వరగా కానీయ్ ...'' వాడి మాటతో నా ఆలోచనలు అసంతృప్తిగా పూర్తయ్యాయి. నీళ్ళు తల మీద నుంచి పోసుకున్నాను.

''ఇదిగో తువ్వాలు... బట్టలిప్పేసి ఆ తీగె మీద పడేసి వచ్చెయ్యి...'' అని రామారావు వెళ్ళిపోయాడు. మరి కాస్సేపులో స్నానం ముగించి ఇంట్లోకి నడుస్తూ చూసిన దృశ్యం చూసి నా కళ్ళు చెమర్చాయి.

రామారావు తలను వాళ్ళమ్మ ఆవిడ పైట చెంగుతో శుభ్రంగా తుడుస్తోంది. ''తలకి అప్పుడప్పుడయినా గుగ్గిలం సాంబ్రాణి పెట్టాల.. అయినా తల శుభ్రంగా తుడుసుకోపోతే తలకి నీరు పట్టేత్తాది'' అంటూనే ముఖం నుండి కాళ్ళ వరకు తుడిచింది.


''ఆ... అది ఎన్నయినా మాట్లాడుతాది గాని... ఆ బాబు వచ్చినాడు ఇద్దరికీ వడ్డించు'' జగన్నాథం మాటతో ఆమె లేచి వెళ్ళి రెండు కంచాల్లో టిఫిన్ అన్నాల్లా పెట్టి తెచ్చింది. రెండు పీటలు వేసి కూర్చోమని చెప్పి మా ముందు పెట్టింది.

''బాబూ! రాడికి అటుకులుప్మా అంటే సిన్నప్పటి నుండి ఇష్టమే...'' అందామె.

''అవును నాతో చెప్పాడు,'మా అమ్మ చేస్తే అమృతం కన్నా రుచిగా వుంటుందని..''నేనింకా చెప్పనే లేదు' ''.... ఎటో ఆడలాగంతాడు గానయ్యా నాను ముసిల్దాన్నయిపోన్నా... ఏటో ఒకటి అగుపిస్తే ఒకటి అగుపడదు.. ముందమతి మరుపొకటి'' అందామె.

''అలాటి వంట తోటి నాకు సంపుతంది'' అన్నాడు జగన్నాథం నవ్వుతూ. ''ఆ...'' మూతి మూడొంకర్లు పెట్టిందతని భార్య.

''కొంచం తియ్యండి.. తినలేనింత'' నా



## వెళ్ళిపో దీపావళీ!

అవును
ఇదేం కొత్తగా వచ్చిందా
సంబరాలు పోవడానికి
ప్రతి వత్సరమూ వచ్చి
నాలో గిలిగింతలు పెట్టి
నా కన్నీటి రుచి చూచేదేగదా!
సగటు మానిసిని హింసించే
కోరికల మేడ
జరీ బుటాల చీకటి పట్టుచీర కట్టిన
నిగ్రో ప్రౌఢ
పిల్లి లేవని ఎన్ని కొంపల్లో
చిచ్చు పెట్టిందో...
ఎన్ని పసి గుండెల్లో
వేదనా పటాసులు పేల్చిందో...
దివ్వెల నెరజాణా!
మువ్వ గజ్జె కట్టి కలవారి లోగిళ్ళలో
రంగుల రంకె లేస్తుంటే
గుడిసె నుండి చూచే
కళ్ళ నుండి నెత్తురు చుక్కలు
చుట్టూ కురుస్తున్న తిమిరవర్షం
అందుకే సీతాకోక చిలుకా!
నీ మాయల వలలు విసరవద్దు
ఆశల హరివిల్లులు సృష్టించ వద్దు
వెళ్ళిపో దీపావళీ!
నా కన్నీళ్ళు నాకున్నాయ్

— ఎస్. మునిసుందరం

మాటకు "ఆ... టీవీని ఎంత బాబు లేలే..." అవి తియ్యకుండా వెళ్ళి మంచి నీళ్ళు గ్లాసులతో తెచ్చిపెట్టింది. అరటిపళ్ళు వొలిచి జగన్నాథం మా కంచాల్లో వేస్తుంటే వాళ్ళ అభిమానానికి హద్దుల్లేవు అనుకున్నా.

భోజనం అయ్యాక వన్నాట్లో నులక మంచం మీద బొంతేసుకొని రామారావు, నేనూ పక్క పక్కనే పడుకున్నాము. అయితే వాళ్ళ నాన్న, అమ్మా పక్కనే కూర్చొని మనమరాలి ముద్దు మాటలు తలచుకొని, బుడి బుడి నడకలు తలచుకొని తెగ మురిసిపోతున్నారు. "ఆలు తెలివై నోళ్ళు. బాగా సదువుతారు.'డాకటేరు, ఇంజనీరు అవుతారని సర్టిఫికేటు కూడా ఇచ్చేసారు. తమ విషయాలే కాక ఊర్లో విషయాలు... కోట్లా టలు... పండుగలు... పార్టీలు అన్నిటి గురించి జగన్నాథం గార్కి అవకాశం ఇవ్వకుండా ఆ తల్లే అన్నీ చెపుతోంది. ఆకాశం వంక చంద్రుడ్ని చూసి ఆ కథలు... ఒకటేమిటి తనకు తెలిసిన జ్ఞానమూ... ప్రపంచమూ... అన్నీ చెపుతూనే వుంది.

తనకి అవకాశం ఇవ్వలేదని కోపం వచ్చిందేమో "పడుకోనివ్వా.. నీకు నిద్దరాదు. అందరూ అలాగే అనుకుంతున్నావా?" కసిరాడు జగన్నాథం.

ఆ ముసలి తల్లికి భర్త మీద కోపం వచ్చిందేమో కాని..."ఔను... నిజమే... పడు కోండి... పడుకోండి" గొంతు చాలా తగ్గి పోయింది. రామారావు కూడా ఏమీ అనలేక పోయాడు. సమయం ఒంటి గంట దాటొచ్చు.

"రా... మనమవతలింట్లో పడుకుందాం.. తెల్లారన్నీ మాట్లాడుదూగానిలే" అంటూ వెళ్తున్న భర్త వెనకాలే నడిచిందామె.

కాసేపు అయాక మళ్ళీ వారి మాటలు నెమ్మదిగా వినిపించాయి "... ఏటీ... కొడు కొచ్చాడని ఇరుగూ పొరుగూ లేపేసి నిద్దలు సెడగొట్టకా... ఇలారా నా పక్కన పడుకో..."

"ఆ... అలాగే... లేపడాకి కాదులే... పప్పు... మినప్పప్పు నానబెడతన్ను.. రేపు కోడి కోసి గారెలు సేద్దామని" కసురుకున్నట్టే వుంది సమాధానం.

తరువాత నిశ్శబ్దం. వారు పడుకున్నారో లేదో తెలియదుగాని మొత్తం మీద నిశ్శబ్దం ఆవరించు కుంది.

"...తొమ్మిది నెలలు కడుపులో పెట్టి మొయ్యడం... ఆ కాలంలో అన్నిటినీ తట్టు కోవడం, వయసొచ్చిన దాక పెంచడం... తరు వాత పెళ్ళి చెయ్యడం... మనమలు... ముద్దు మనమలు వాళ్ళ ఆశల పొదరిల్లు!' పెళ్ళి చెయ్యడం అంటే పెళ్ళానికి ఒప్పజెప్పేయడం... కట్టుబడి పోవటం' అనుకుంటారేమో కొందరు...' రామారావు మాటలు వింటుంటే ఎందుకోగాని నా వీపు మీద కొరడాతో ఎవరో కొట్టినట్లయింది.

"... అలా అంటావు... మరి ఆ కన్న తల్లిదండ్రులు ఆ కన్నవారికి కట్టుబడి వున్నారా? లేకపోతే కట్టుకున్న భార్యకో.. భర్తకో కట్టుబడి వున్నారా?" ఎందుకో అడగాలని అనిపించి అడిగేసాను.

"అలా అని నేననుకోను.. ఆకలేస్తే పాలు తాగెయ్యటమే మనకు తెలుసు. కాని ఆ పాలిచ్చిన తల్లి గురించి ఒక్కనాడు ఆలోచించం. మనకు ఆకలి తీరిపోతే చాలు. పెద్దయ్యాక వయసొచ్చాక ఆ అవసరం వుండదు... వయసుకు కావలిసిందల్లా 'శరీర వాంఛ!' దాని ముందు ఈ మమకారాలు, ఆప్యాయత పేగుకోత... కన్నవారి కలలు కూళ్ళు కనిపించవు. ఆ వాంఛను తీర్చేది పెళ్ళాం. ఆ వాంఛ తీరిపోదు. తీరినా మళ్ళీ పుడుతుంది. చచ్చేదాక (సాధారణంగా) ఉండొచ్చు..." రామారావు మాటలకు అడ్డు తగులుతూ "భార్య అంటే 'పడకిల్లు' అని ఎందుకనుకోవాలి? కష్టసుఖాల్లో పాలుపంచు కోదా?" నేనడిగాను.

"... పంచుకుంటుంది. జీవితాంతం తోడు వుంటుంది. కాని ఆమె సయితం తల్లయితే తనువు పంచుకున్నవాడి కన్నా కన్నపేగు తెంచు కున్నవాడినే ఎక్కువ ప్రేమిస్తుంది. తన ఆశలు కన్నవాళ్ళ మీద పెట్టుకుంటుంది. ఆ ఆశలు భర్త తీర్చలేడనా? కాదు... కానేకాదు... తమ ముసలి తనంలో తమకో ఆసరా అవుతారని... అంతే... అందుకే కొందరు తమ జీవిత భాగస్వామికి లేని విలువ కన్నవాడికిస్తుంటారు. అందుకు అవతలి భాగస్వామి ఏ మాత్రం నొచ్చుకోదు... ఎందుకు...? ఆ ప్రేమకు అంచనాలు... అంచులూ లేవు. అది అనంతం. అది నిలబెట్టు కోవాలంటే కన్నవాళ్ళ బాధ్యత పేగుతెంచుకు పుట్టిన వాళ్ళ మీద వుంది" అన్నాడు రామారావు.

నేనేమీ జవాబివ్వలేకపోయేసరికి తనే అన్నాడు. "అమ్మ నాన్నల మీద బాధ్యత అంటే నెలకు వందో పదో పంపడం కాదు. వాళ్ళెలా వున్నారో పట్టించుకోకపోవడం కాదు. ఆ డబ్బులతో కష్టాలు, అవసరాలు తీరిపోతాయనుకోవడం కాదు. కనీసం నెలకోసారయినా కనిపించి రావాలి. వారి ప్రేమను, ఆప్యాయతను, అభిమానాన్ని అన్నిటికీ మించి మాతృత్వాన్ని అందుకొని రావాలి. అప్పుడే వారు పులకించిపోతారు. స్కూల్ నుంచి మన పిల్లాడు రావడం లేటయితేనే మనమెంతో గాబరా పడిపోతాం..."

తరువాత రామారావు మాటలు నాకు వినిపించడం లేదు. కళ్ళు మూసుకున్నా మనో దర్పణంలో ముసలి ఆకారం కన్పిస్తోంది. ఆ ముసలి ఆకారం తనా తల్లిది. గూనితో గుప్పితో వున్నా అసహ్యంగా ఇప్పుడు అనిపించడం లేదు. కాని... కాని ఆ రూపు యువరక్తం నాలో ప్రవేశించిన రోజుల్లో అసహ్యాన్ని కలిగించింది. గుడి కెళ్ళినా, స్కూల్‌కు వెళ్ళినా తల్లికి ఆమడ దూరం ముందుగాని, వెనుకగాని నడిచేవాడ్ని. ఆ కడుపులోంచే పుట్టానన్న ఆలోచన ఆనాడు ఎందుకు కలుగలేదు? ఈనాడు అది నెమ్మదిగా అవగతమవుతోంది. మరి.. ఈనాడు ఒక్కసారిగా వెనక్కి తిరిగి చూస్తే ఏముంది? పల్లెటూర్లో

ఎదురుచూపులు చూసే తల్లికి ఎడారి బతుకు నేను ప్రసాదించానా? రోడ్డు వార నిలబడి వచ్చీపోయేవార్ని చూస్తూ నా కోసం ఆనవాళ్ళు వెతుక్కుంటోందేమో...' ఆలోచనలు కళ్ళలో అలలయ్యాయి.

రామారావు నిద్రలోకి అప్పుడే జారుకుంటు న్నట్లున్నాడు. నాకు మాత్రం నిద్ర రావటం లేదు. అటూ ఇటూ దొర్లాను. లేచి కూర్చు న్నాను. అటూ ఇటూ పచార్లు చేసి మళ్ళీ పడుకున్నాను.

ఇంతలో రామారావు తల్లి లేచి దీపం ముట్టిం చింది. ''లెగు.. లెగు'' అంటూ ఆవిడ భర్తను కూడా లేపినట్లుంది.

కాసేపట్లో ఇద్దరూ పెరట్లోకి వెళ్ళారు. నేను లేచి కూర్చొని వాళ్ళను గమనిస్తున్నాను. రామా రావు తల్లి రోట్లో మినప్పప్పు వేసి రుబ్బడం మొదలు పెట్టింది. తండ్రి జగన్నాథం బుట్టలో మంచి కోడిని తీసి దాన్ని చంపి, వెంట్రుకలు తియ్యడం మొదలుపెట్టాడు.

వారిద్దరి మధ్య మాటలు మొదలయ్యాయి.


''అనే.. నేను బాబుతో నెల్తాను. నాల్రోజు లెందుకూ.. రెండ్రోజుల్లో వచ్చేస్తాను.. ఎన్నాల్టి నుండో ఆడూ రమ్మంటున్నాడు...''

''... ఆ...ఆ... నీవు కొత్తామాస పోతే ఎల్దూగాని గాని... నాకయితే మనుమరాలు రేత్రంతా కల్లోకొచ్చింది. ఎన్ని ముద్దులో ఎట్టింది. తేగుడుతో నా సీర తడిసిపోనాదట...''

''... అది కాదే...''

''నేను ఇట్నుండెల్లి అట్నుంచి వచ్చేస్తా... సూసొచ్చీడమే''

''... ... ... ...'' ఈసారి జగన్నాథం గారి నుంచి సమాధానం లేదు.



ప్రక్కబాత్ రూంలో స్నానం చేస్తున్న సుబ్బలక్ష్మిని దొంగతనంగా తన బాత్ రూంలోంచి తొంగి చూసిన సుబ్బారావుతో... ''ఛీ...పాడు బుద్ధి... అంతా మా వారిలాగానే చేస్తున్నారే'' అంది...

సుబ్బారావు మర్నాటికల్లా బాత్ రూం కిటికీ మూయించేశాడు.

- జయశ్రీ మద్రాసు

''పోనీలే నువ్వే ఎల్లు... నీవంతేనే ఎక్కువ అవస్త...'' అతని భార్య గొంతు బొంగురు పడిపోయింది.

''లేదు.. లేదు.. నువ్వే ఎళ్ళు...''

ఇద్దరూ కోర్కెను అణచుకొని నిస్వార్థు లయ్యారు.

కాస్సేపు నిశ్శబ్దం.

అంతలో వేకువజాము అవడానికి సంకేతంగా కోడి కూత వినిపించింది.

''పోనీ ఇద్దరమూ ఎల్దామంటే గాదిలో నాలు గ్గింజలున్నాయి. అవి ఎండబెట్టి మిల్లాడించల్ల. ఏసవి సెలవులకి పిల్లా పిచ్చుక వస్తారు. ఆలొచ్చినపుడు ఆలకి కష్టం తగలకూడదు. ఉన్ని రెండ్రోజులు సక్కగా మాటామంతీ...''

''అసలీ సారి వస్తారో ప్రవేట్లు గట్రా అనీ...''

''పోని ఏది సేద్దామన్నా... ఎల్దామన్నా కళ్ళం సెక్క సోడి కాపుకొచ్చింది. నువ్వే ఎళ్ళు...''

''నువ్వే ఎళ్ళు...''

ఇద్దరూ ఒక రాజీకి రాలేకపోయారు. ఇద్దరికీ కలిసే వెళ్ళాలని కబుర్లు చెప్పుకోవాలని - మనుమల బుద్ధులు, చేష్టలు చూసి 'నీ గుణాలే...' అని ఒకర్ని ఒకరు చిన్న పిల్లల్లా వెక్కిరించుకోవా లని... ఇద్దరికీ వున్నట్లు వారి మాటల్లో భావాలు వ్యక్తం చేస్తూనే వున్నాయి.

కానీ ఇద్దరూ కలిసి వూరెళ్ళడం జరిగే పని కాదని తెలుస్తోంది.

'పేగుతీపి... బాంధవ్యం... కలిసిమెలి సుండడం... మమకారం... అనుబంధం...' ఇలాంటి పదాలకి అర్థం నాకిప్పుడిప్పుడే అర్థ మౌతోంది. నా మనసు నా తల్లి చుట్టూ ప్రదక్షిణం చేస్తోంది. ఊత కర్రతో ఎవరూ లేని ఏకాకిలా ఎలా... ఎలా వుందో? ఆమెకు మాత్రం ఆశలుండవూ? అందర్నీ చూడాలని - కలిసి చివరి క్షణాల్లో జీవితం ముగించాలని ఆమె పేగుకీ అనిపించదూ? ఇవన్నీ తీరకుండానే నే పోతానేమో అనే మనోవ్యథతో నా తల్లి సగం చిక్కి చేతులు నా కోసం చాచుతున్నట్లనిపించి వళ్ళంతా చెమట పట్టింది, వెంట్రుకలు నిక్క బొడుచుకున్నాయి. కాళ్ళు చేతులు సన్నగా వణికినా మనసు మాత్రం పెద్ద కుదుపుకే గురయింది. ఇంక అక్కడ ఒక్క క్షణం నిలబడ లేకపోయాను. బట్టలు తొడుక్కొని రామా రావుకు చెప్పాలనే ఆలోచనైనా లేకుండా వీధి గుమ్మంబడి బయటకు నడిచాను.

నా తల్లి చెంత ఎంతో వేగిరం వాలాలని వుంది. ఆమె స్పర్శ కోసం నా శరీరం అల్లాడి పోతోంది. నా అడుగులింకా ఆ వూరిని దాటక పోయినా, నా తలపులు మా ఇంటి తలుపులు తెరిచాయి. నా తల్లి కోసం తాపత్రయపడు తున్నాయి.

